# బనశంకరి అమ్మవారి సేవలో జడ్పిటిసి సుచిత్ర



ఐరాల ఏప్రిల్ 30 స్వర్ణ సాగరం

బనశంకరి అమ్మవారి సేవలో జడ్పిటిసి సుచిత్ర. ఐరాల బెంగళూరులోని బనశంకరి అమ్మవారి నీ అక్షయ తృతీయ సందర్భంగా అమ్మవారిని కుటుంబ సమేతంగా ఐరాల జడ్పిటిసి సుచిత్ర దర్శించుకున్నారు, అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు, ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ బాగుండాలని అక్షయ తృతీయ సందర్భంగా అమ్మవారిని కోరుకున్నామని తెలియజేశారు.

# పౌరులు రాజ్యాంగం కల్పించిన తమ హక్కులను కాపాడుకోవాలి



## డిప్యూటీ తహసిల్దార్ అజంతుల్లా ఖాన్

కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 30

పౌరులు రాజ్యాంగం కల్పించిన తమ హక్కులను కాపాడుకోవాలని కోట మండల డిప్యూటీ తహసీల్దార్ అజంతుల్లా ఖాన్ పేర్కొన్నారు. బుధవారం కోట మండలం చెండోడు పంచాయతి పరిధిలోని నిలగిరి గిరిజన కాలనీలో పౌర హక్కుల దినోత్సవంను అజంతుల్లా ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ అజంతుల్లా ఖాన్ పౌర హక్కులు అనేవి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పొందుపరచిన రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులు అని,ఎస్సి,ఎస్టీ లకు ఎస్సి ఎస్టీ అట్రాసిటీ చట్టం ఒక ఆయుధమని ప్రతి ఒక్కరు ఈ పౌర హక్కులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. గ్రామంలో కులాలకు, మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని,పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉన్నప్పుడు మాత్రమే సమాజంలో మార్పు వస్తుంది అన్నారు.గ్రామంలో అందరూ సోదర భావంతో మెలగాలన్నారు.గ్రామంలో అంటరానితనం వంటి అమానుషమైన చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యు.ఎస్ ఏ.ఈ అరవింద్,సీడీపీఓ మునికుమారి,ఆర్.ఐ ప్రసాద్, వీఆర్వోలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్



ఐరాల ఏప్రిల్ 30 స్వర్ణ సాగరం

నేడు ఐరాల మండలంలో అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ .ఐరాల మండలం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాలు గా మహాత్మ జ్యోతిరావుపులే, మన్యశ్రీ కన్షిరాం , బాబా సాహెబ్ అంబేద్కర్ గార్ల జయంతులు సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ జరపడం జరుగుతుంది.అందులో భాగంగా ఈ సంవత్సరం మార్చి 15 న ప్రారంభించి మే 1 వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని ఈ టోర్నమెంట్ లో ఐరాల మండలం లోని 44 గ్రామాలు , పూతలపట్టు మండలం నుంచి 2 గ్రామాలు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ ప్రతి శనివారం , ఆదివారం లో మాత్రమే నిర్వహించడం జరిగిందని అందులో భాగంగా గురువారం ఉదయం బెస్తపల్లె తో చిన్నవెంకటంపల్లె ఫైనల్ మ్యాచ్ మిట్టమాదిపల్లె, వై.ఎస్ గేట్ డైరీ వెనకాల గ్రౌండ్ లో తలపడనున్నాయని టోర్నమెంట్ నిర్వహాలు ఐరాల మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్ తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలు గా ఐరాల మండల యువత ఆధ్వర్యంలో విజయంతం గా జరిపించడానికి సహకరిస్తున ఐరాల మండల యువత కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ గురువారం జరిగే క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ కి అందరూ రావాలనీ అర్గెన్సర్ పవన్, దేవరాజులు,బ్రాహ్మతేజ, పృథ్వీ మరియు ఐరాల మండల యువత కోరారు.

# వైభవంగా తిరుప్పావడ సేవ

కాణిపాకం ఏప్రిల్ 30 స్వర్ణ సాగరం



కాణిపాకం లో వైభవంగా తిరుప్పావడ సేవ . కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరద రాజ స్వామి వారి ఆలయం నందు బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా వరద రాజు స్వామి వారికి ఆలయంలో అత్యంత వైభవంగా అన్నకుటోత్సవ సేవ (తిరుప్పావడ సేవ) నిర్వహించడం జరిగింది, ఈ పూజ కార్యక్రమానికి దాత పట్టాభి నాయుడు కాకర్లవారి పల్లి వారు, భక్తులు,ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరిడెంట్ కోదండపాణి, కాణిపాకం స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఉభయదారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నా రక్తంలోనే లేదు..

## బహిరంగ చర్చకు సిద్ధమా ఎమ్మెల్యే థామస్...?

-బురద రాజకీయాలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టు

-ప్రెస్ మీట్లో మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి చురకలు



శ్రీరంగరాజపురం: స్వర్ణసాగరం: ఏప్రిల్ (30)

గత 40 సంవత్సరాల నా రాజకీయ పాలనలో అవినీతికి పాల్పడి ఉన్నట్లయితే,బహిరంగ చర్చ చర్చ ద్వారా నిరూపించడానికి నువ్వు సిద్ధమా... ఎమ్మెల్యే థామస్ అంటూ... మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి చురకలు అంటించారు. బుధవారం మండలంలోని 49. కొత్తపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గత పాలన లో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పల్లె పల్లెకు గుడులు గోపురాలు, రహదారులు ,తాగునీటి సౌకర్యం, గ్రామీణ ప్రాంతాలకు నూతన రహదారులు ఏర్పాటు చేసిన ఘనత తనదని, ప్రస్తుతం కూటమి ఎమ్మెల్యేగా గెలిచిన నీవు నియోజకవర్గ వ్యాప్తంగా బినామీల ద్వారా ఎక్కడ చూసినా మట్టి, గ్రానైట్ , ఇసుకలను దాదాపు 300 కంటైనర్ల ద్వారా తరలించుచున్న ఘనత నీకు దక్కిందని, అలాంటి వ్యక్తి నా గురించి విమర్శలు చేయడం మానుకోవాలని హితవు చేశారు. నేను చేసిన తప్పులు ఏమైనా ఉంటే... అది నిరూపణ చేయి... నేను దేనికైనా సిద్ధంగా ఉన్నానని ధీమా వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల అందడమే కాకుండా , ప్రతి రైతు, ప్రతి అక్క ,చెల్లెమ్మ ,అవ్వ తాతలు , నవ్వులు చిందించడం జరిగింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అలాంటి పథకాలు అందించడంలో విఫలమైందన్నారు. నియోజకవర్గానికి సీఎం చంద్రబాబు నాయుడిని రప్పించిన ఘనత ...అని నీవు చెప్పుకోవడం సిగ్గుచేటని, సీఎం ద్వారా నియోజకవర్గానికి ఉపయోగపడే నూతన పరిశ్రమ, ప్రాజెక్టు గానీ తదితర అంశాలను దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేపించావా

... చేపించినట్లయితే నేను నీ శ్రేయస్సు సలాం కొడతానన్నారు. ఇలా గాలి మాటలు మానుకొని నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడితే మంచిగా పేరు ఉంటుందని చలొత్తి విసిరారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్ నాయకుడు స్పైలా (జై చంద్ర రెడ్డి) నూతన గృహప్రవేశానికి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించారు. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు స్పైలా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామిని ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేశారు. కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లిమిట్ట గ్రామంలో దివంగత మాజీ వైఎస్సార్సీపీ నాయకుడు రంగనాథ రెడ్డి మృతి చెంది సంవత్సర కావడంతో ఆయన కుమారుడు సురేష్ తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు.

### కార్యకర్తలకు దిశా నిర్దేశం

వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులే నా బలమని ఎవరు అధైర్య పడకండి అని ప్రతి కార్యకర్తకు నాయకులకు వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత జగనన్న, నేను అండగా ఉంటానని భరోసా కల్పించారు.

గ్రామాల్లో విభేదాలను వ్యక్తిగత కక్షలును దూరం పెట్టి వైఎస్ఆర్సిపిపార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐక్యమత్యంతో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలని ఎదుర్కోనాలన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గురవారెడ్డి, మండల కన్వీనర్ మణి, ఎంపీపీ సరిత జనార్ధన్, జిల్లా క్రియాశీలక కార్యదర్శి విజయబాబు, యూత్ నాయకుడు శ్యామ్, ఎంపీటీసీ కోటిరెడ్డి బాబు, మాజీ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గోవిందరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ యేసయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలప్ప, యువ నాయకులు యుగంధర్ రెడ్డి, సుధా,సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, నాయకులు బాబు ,అమృత రాజ్, శేషాద్రి, మణి, అమాసయ్య, భూపతి రెడ్డి, ముత్తుగ, అశోక్, చంద్రశేఖర్ రెడ్డి, బాలాజీ, ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు






# దేవస్థానం వసతి కాటేజీ నిర్మాణానికి విరాళం 6,50,000



ఆలయ అధికారులకు డిడి అందజేస్తున్న వెంకటలక్ష్మి నరసింహస్వామి వారి కుటుంబ సభ్యులు

కాణిపాకం ఏప్రిల్ 30 స్వర్ణ సాగరం

కాణిపాకం దేవస్థానం వసతి సముదాయం కాటేజీ నిర్మాణానికి విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం వసతి సముదాయం (కాటేజీ) నిర్మాణానికి విరాళం – 6,50,000 రూపాయలు, (డి.డి) దాత వెంకట లక్ష్మీ నరసింహస్వామి , వారి కుటుంబ సభ్యులు, తూర్పు గోదావరి జిల్లా, కోరుకొండ వాస్తవ్యులు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన ఆలయ సూపరిడెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికులు మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి షేక్ సైదా

## భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు షేక్ సైదా

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 30



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం లోని టౌన్ హాల్ నందు బుధవారం భవన నిర్మాణ కార్మికుల సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో హుజూర్ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ మే 1న జరగబోయే మేడే కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ సభ్యులు అందరూ పాల్గొనాలని అలాగే మొదటి జెండా టౌన్ హాల్ వద్ద రెండవది కూలీల అడ్డా వద్ద మూడవది అడ్డ రోడ్డు నందు ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు.భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులందరూ అత్యధికంగా పాల్గొని మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని షేక్ సైదా కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బంకా శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వినాయక రావు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ నాబార్డ్ ప్రోత్సాహంతో ఆంధ్రప్రదేశ్ మాజీ సైనికులను అగ్రి ఎంటర్ పెన్యూరుగా శిక్షణ తరగతులు





స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి

ఆంధ్రప్రదేశ్ మాజీ సైనికులకు నాబార్డ్ స్పాన్సర్షిప్ తో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ మేనేజ్మెంట్ (మేనేజ్) రాజేంద్రనగర్ హైదరాబాద్ లో ,15 రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణను పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ శిక్షణలో భాగంగా మాజీ సైనికులను అగ్రి ఎంటర్ పెన్యూర్ గా తీర్చిదిద్దడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా నుంచి మాజీ సైనికలు పులి శ్రీకాంత్., ఎస్ కిషోర్ కుమార్. పాల్గొని శిక్షణ పొందినారు.. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనికుల వెల్ఫేర్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి .వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సర్టిఫికెట్ల ప్రధానం చేయడం జరిగింది. వీరితోపాటు మేనేజ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. బాలసుబ్రమణ్యం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సహజీ సంబాజీ డాక్టర్ అరవింద డాక్టర్ శ్రీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# మధుసూదన్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమం





## సన్మానించిననాయకులు,అధికారులు

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి


తొట్టంబేడు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న మధుసూదన్ రెడ్డి పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం, వైసిపి పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా టిడిపి మండలాధ్యక్షుడు గాలి మురళి నాయుడు, వైఎస్ఆర్సిపి తొట్టంబేడు ఇంచార్జ్ వాసు నాయుడు లు మాట్లాడుతూ మధుసూదన్ రెడ్డి మండలానికి చేసిన సేవలను కొనియాడారు.అనంతరం గజ మాలలు వేసి దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో సురేంద్రబాబు గతంలో ఎంపీడీవో గా పనిచేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో విజిలెన్స్ అధికారిగా పనిచేసి పదవి విరమణ పొందిన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ..వృత్తి పట్ల ఆయన శ్రద్దను సమయ స్ఫూర్తిని, సహచర అధికారులతో నిబద్ధతతో ఏ పని చెప్పిన వెంటనే స్పందిస్తూ ఆయన పనితీరును మరొకసారి గుర్తు చేసుకుని కొనియాడారు.అనంతరం జ్ఞాపికలు ఇచ్చి ఘనంగా గజ మాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జగన్, తెలుగుదేశం నాయకులు ప్రకాష్ నాయుడు, వైయస్సార్సీపి మండల వైస్ ఎంపిపి మల్లికమ్మ, జడ్పిటిసి భర్త మునిరత్నం, మండలాధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయతీ సెక్రటరీలు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.





# శివాజీ వారసుడు సంబాజీ రాజే చత్రపతిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి





స్వర్ణసాగం- శ్రీకాళహస్తి

పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి విచ్చేసిన శివాజీ వారసుడు సంభాజి రాజే ఛత్రపతి వీరికి శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు .అనంతరం ప్రత్యేక రాహు కేతువు పూజ పాల్గొన్నారు. వేద పండితులతో ఆశీర్వదించి స్వామి అమ్మ వాళ్ళ శేష వస్త్రం సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్ , నియోజవర్గం యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ కంటా ఉదయ్ కుమార్, వర్క్ బోర్డ్ మాజీ చైర్మన్ షేక్ ,నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్, షేక్ అస్లం, విజయ్ కుమార్ రెడ్డి, జయ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి జోలికి వచ్చినందుకే అధః పాతాళానికి పడ్డ వైసిపి!

**దళిత రాజధాని అమరావతిని ముంచడానికి ప్రయత్నం చేసి నిండా మునిగిన జగన్!!**

**మళ్లీ రంగ రంగ వైభవంగా అమరావతి పనుల ప్రారంభం!!!!!**

**చిత్తూరు జిల్లా టిడిపి నాయకుల హర్షం.**

స్వర్ణసాగరం చిత్తూరు ఏప్రిల్-30

అమరావతి రైతుల త్యాగాలని అవమానపరచి ,అమరావతిని తాకినందుకే జగన్మోహన్ రెడ్డి, వైసీపీ ఆధపాతాళానికి పడిపోయిందని చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు అన్నారు. అమరావతి రైతుల యొక్క బలిదానం వలన ఈరోజు అమరావతి నిర్మాణ కార్యక్రమాలు పునః ప్రారంభమవుతుందని, అందుకు చంద్రబాబునాయుడుకి, దేశ ప్రధాని మోడీకి, చిత్తూరు జిల్లా ప్రజల పక్షాన ధన్యవాదాలు, కృతజ్ఞతలు, తెలియజేశారు. భారత దేశ రాజకీయ చరిత్రలోనే ఎప్పుడు లేని విధంగా 1631 రోజులు నిర్విరామమైనటువంటి పోరాటం చేసినటువంటి అమరావతి రైతులు, అదేవిధంగా 230 మంది పైగా రైతులు ప్రాణ త్యాగం చేసి అమరావతిని నిలబెట్టారని అన్నారు. 3000 పోలీసు కేసుల్ని అవలీలగా ఎదుర్కొని, మహిళలు సైతం ఉద్యమాలలో పాల్గొని అమరావతి నిలబెట్టారని, అది అమరావతి యొక్క శక్తి అని, సందర్భంగా చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు అమరావతి పైన తమ వైఖరిని మార్చుకొని మూడు రాజధానుల నినాదాన్ని పక్కన పెట్టి అమరావతికి మద్దతు పలకాలని, లేకుంటే వైసిపి జగన్మోహన్ రెడ్డి కాల గర్భంలో కలిసిపోతారని అన్నారు. రైతుల త్యాగాలని హేళన చేశారని, అందుకే ఈరోజు అవహేళన పడ్డారని అన్నారు .49 వేల కోట్ల రూపాయలతో అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమాలు జరుగుతుండటం ప్రపంచ దేశాలు నివ్వెరిపోయే విధంగా నిర్మాణ కార్యక్రమాలు జరుగుతుందని అన్నారు. అమరావతిని కుల రాజధానిగా ముద్ర వేసి జగన్మోహన్ రెడ్డి పాతాళానికి పడ్డారని అన్నారు. అమరావతి దళిత రాజధాని అన్న విషయాన్ని మరిచిపోయి, దళిత రాజధాని పైన విషయం కక్కి ఈరోజు తాను రాజకీయంగా గల్లంతయిన విషయం ప్రజలందరికీ తెలిసింది అని అన్నారు. ఇప్పటికైనా విషం కక్కే రాజకీయాలు పక్కన పెట్టాలని ఈ సందర్భంగా టిడిపి నాయకులు అన్నారు. మే రెండో తేదీన ప్రధాని చేతులతో శంకుస్థాపన కార్యక్రమాలు, పునర్నిర్మాణ కార్యక్రమాల ప్రారంభమవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరగాలని కోరుకున్నారు .ఈ యొక్క ప్రెస్ మీట్ లో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిష్టియన్ అధ్యక్షుడు మేషాక్ పూతలపట్టు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సప్తగిరి ప్రసాద్ పాల్గొన్నారు.




# మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి ఐఎఫ్ టి యు





స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

139వ మే డే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐఎఫ్ టి యు నాయకులు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి డివిజన్ నాయకులు జాకీర్ మాట్లాడుతూ.. ఉదయం ఎనిమిది గంటలకు శ్రీకాళహస్తి పట్టణంలోని ఐఎఫ్ టి యు కార్యాలయంలో మే డే కార్యక్రమంలో పాల్గొని జండా ఆవిష్కరణ చేయాలన్నారు. అనంతరం ప్రతి కార్యంలో కరపత్రాలను విడుదల చేశారు. జండా ఆవిష్కరణ అనంతరం 300 మంది కార్మికులతో ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంబేద్కర్ భవన వద్ద సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉప అధ్యక్షులు రామనేని హరికృష్ణ హాజరవుతున్నారు.అన్నారు పట్టణ నాయకురాలు శోభ మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి స్వరాజ్యలక్ష్మి. కోశాధికారి ట్. కల్పన నాయకులు స్వర్ణ. జహీరా బేగం . శాంత కుమారి. వసంత. తదితరులు పాల్గొన్నారు

# పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించిన విఆర్ఓ రాజేశ్వరి



తవణంపల్లి స్వర్ణసాగరం ఏప్రిల్ 30

సివిల్ రైట్స్ డే (పౌరహక్కుల) దినోత్సవం లో భాగంగా తవణంపల్లి మండలం ఏ గొల్లపల్లి పంచాయతీ ఎస్సీ కాలనీలో విఆర్ఓ రాజేశ్వరి ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ తహసిల్దార్ రమణ పాల్గొని ఈ సందర్భంగా సాయంత్రం ఐదు గంటలకు ఆయన మాట్లాడుతూ . సివిల్ రైట్స్ డే ప్రత్యేకతలను గురించి తెలియజేశారు. ఎస్సీ గ్రామాల ప్రజలు వారి సమస్యలు గుర్తించి వారి సమస్యలకు వారే పరిష్కారం చేసుకునే విధంగా అభివృద్ధికి వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను చట్టాల గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బహుజన వాలంటీర్ ఫోర్స్ మండల అధ్యక్షులు పి చంద్రబాబు ఉపాధ్యక్షులు మూర్తి బహుజన ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పట్నం భాస్కర్ తడకర శంకర్ మరియు గొల్లపల్లి గ్రామ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కలెక్టర్ ఆదేశంతో దారి సమస్య పరిష్కారం





బంగారుపాళ్యం.స్వర్ణ సాగరం.ఏప్రిల్ 30

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల పరిధిలోని టేకుమంద గ్రామం టేకుమంద లెక్క దాఖలా సర్వే నెంబర్ 155/1లోని కళ్ళం బండ పరంబోకును భూమిని అదే గ్రామానికి చెందిన రైతు సుధాకర్ కుటుంబ సభ్యులు ఆక్రమించుకుని రైతులు గిరిబాబు, సుబ్రహ్మణ్యం ,బాలకృష్ణ, శ్రీనివాసుల భూములకు పోవు దారి లేకు ండా చేయడంతో కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు మేరకు బుధువారం బంగారుపాళ్యం తహసీల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్ సూచన మేరకు ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూమిలో వీఆర్వో నాగరాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో ఎవరు ప్రవేశించ కూడదని బోర్డు పెట్టి రైతులు గిరిబాబు, సుబ్రహ్మణ్యం,బాలకృష్ణ,శ్రీనివాసులకు వారి భూములకు పోవు దారి సౌకర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

